నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

మెయిల్ మోటార్ సర్వీసులో స్కిల్డ్ ఆర్టిసన్ పోస్టులు

బెంగళూరులోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్‌కు చెందిన మెయిల్ మోటార్ సర్వీస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ మోటార్ వెహికల్ మెకానిక్: 02
★ మోటార్ వెహికల్ ఎలక్ట్రీషియన్: 01
★ పెయింటర్: 01 ★ టైర్‌మ్యాన్: 01

అర్హత: పోస్టును అనుసరించి ఎనిమిదో తరగతి, ట్రేడ్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్.

వయసు: 01.07.2023 నాటికి 18- 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎంపిక: కాంపిటేటివ్ ట్రేడ్ టెస్ట్ తదితరాల ఆధారంగా.

దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా 'మేనేజర్, మెయిల్ మోటార్ సర్వీస్, నం.4, బసవేశ్వర రోడ్, వసంత్ నగర్, బెంగళూరు' చిరునామాకు పంపాలి.

దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: 05.08.2023.

వెబ్‌సైట్: www.indiapost.gov.in/vas/Pages/IndiaPostHome.aspx

కోల్‌కతాలో టెక్నికల్ అసిస్టెంట్‌లు

కోల్‌కతాలోని ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కలరా అండ్ ఎంటరిక్ డిసీజెస్ రెగ్యులర్ ప్రాతిపదికన 28 టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

విభాగాలు: బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, వైరాలజీ, ఇమ్యునాలజీ, ల్యాబ్ టెక్నాలజీ, ల్యాబొరేటరీ యానిమల్ కేర్, సోషల్ వర్కర్, హెల్త్ వర్కర్, ఇన్‌స్ట్రుమెంటేషన్, సివిల్, ఎలక్ట్రికల్, ఐటీ.

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, డిప్లొమా.

వయసు: 30 ఏళ్లు మించకూడదు.

దరఖాస్తు రుసుము: రూ.600. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంటుంది.

ఎంపిక: రాత పరీక్ష, సర్టిఫికెట్ వెరిఫికేషన్ తదితరాల ఆధారంగా.

దరఖాస్తుకు చివరి తేదీ: 14-08-2023.

వెబ్‌సైట్: https://www.niced.org.in/

ప్రవేశాలు

మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా కోర్సులు

న్యూదిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ 2023-24 విద్యా సంవత్సరానికి దూరవిద్య పీజీడీఎంలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

★ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మేనేజ్‌మెంట్: 100 సీట్లు
★ హాస్పిటల్ మేనేజ్‌మెంట్: 300 సీట్లు
★ హెల్త్ ప్రమోషన్: 150 సీట్లు
★ అప్లైడ్ ఎపిడెమియాలజీ: 150 సీట్లు
★ పబ్లిక్ హెల్త్ న్యూట్రిషన్: 150 సీట్లు
★ హెల్త్ కమ్యూనికేషన్: 150 సీట్లు

అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ.

బోధనా మాధ్యమం: ఇంగ్లిష్.

కోర్సు అడ్మిషన్ ఫీజు: రూ.21,000.

ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-08-2023.

ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరి తేదీ: 31-08-2023.

వెబ్‌సైట్: http://www.nihfw.org/

మ్యాట్- సెప్టెంబర్ 2023

ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్- మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్(మ్యాట్) సెప్టెంబర్ 2023 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రముఖ బిజినెస్ స్కూళ్లు అందిస్తున్న మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చు.

అర్హత: ఏదైనా విభాగంలో డిగ్రీ. ప్రస్తుతం చివరి సంవత్సర పరీక్షలు రాసే విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

పీబీటీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 29-07-2023.
పీబీటీ అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్: 31-08-2023.
పీబీటీ పరీక్ష తేదీ: 03-09-2023.
సీబీటీ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ: 12-09-2023.
సీబీటీ అడ్మిట్ కార్డ్ డౌన్‌లోడ్: 14-09-2023.
సీబీటీ పరీక్ష తేదీ: 17-09-2023.
మ్యాట్ ఫలితాల వెల్లడి: 2023, సెప్టెంబర్ చివరి వారం.
వెబ్‌సైట్: https://mat.aima.in/

నిట్ తిరుచ్చిలో ఎంటెక్, ఎంఆర్క్

తిరుచిరాపల్లిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ 2023-2024 విద్యా సంవత్సరానికి స్పాన్సర్డ్ కేటగిరీలో ఎంటెక్, ఎంఆర్క్ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

1. మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (4 సెమిస్టర్లు): కెమికల్ ఇంజినీరింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, డేటా అనలిటిక్స్, ఎనర్జీ ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ తదితరాలు.

2. మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (4 సెమిస్టర్లు)

అర్హత: కనీసం 60% మార్కులతో సంబంధిత విభాగంలో బ్యాచిలర్స్ డిగ్రీ. అభ్యర్థులు సంబంధిత విభాగంలో కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.

ఎంపిక: రాత పరీక్ష/ ఆన్‌లైన్ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-07-2023.

ఇంటర్వ్యూ తేదీ: 07-08-2023.

వెబ్‌సైట్: https://www.nitt.edu/

చదువు
కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలుఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

కెరియర్ కౌన్సెలింగ్...

ఉచితంగా ఇలా!

'మీరు ప్రేమించే ఉద్యోగాన్ని ఎన్నుకోండి.. అప్పుడు జీవితంలో ఒక్కరోజు కూడా పని చేస్తున్నామనే భావన కలగదు' అనేది పెద్దల మాట. ఎందుకంటే మనసుకు నచ్చిన వృత్తిలో ఉంటే ఆ సంతోషం, సంతృప్తి మాటల్లో చెప్పలేం. సగటు మనిషి తన జీవితంలో సగానికిపైగా వృత్తిలోనే గడిపేస్తాడు. తన అభివృద్ధినీ, ముందు తరాల భవిష్యత్తునూ నిర్దేశించే అంతటి ప్రాముఖ్యం కలిగిన ఉద్యోగ జీవితాన్ని నిర్ణయించుకోవడంలో ముందుచూపు చాలా అవసరం. ఇందుకు ఏం చేయాలి, ఎలా చేయాలనేది తెలిసి ఉండాలి. దీనికోసమే కొన్ని సంస్థలు ఆన్‌లైన్‌లో కెరియర్ కౌన్సెలింగ్ అందిస్తున్నాయి. అవేంటో, ఆ సేవలను ఎలా ఉపయోగించుకోవచ్చో పరిశీలిద్దాం!

విద్యార్థి తన ఉద్యోగ జీవితాన్ని తీర్చిదిద్దుకోవడంలో కౌన్సెలింగ్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. కొన్ని సర్వేల ప్రకారం సరైన సమయంలో కెరియర్ కౌన్సెలింగ్ తీసుకున్న అభ్యర్థులు జీవితంలో సంతోషకరమైన ఉద్యోగ జీవితాన్ని పొందుతారని రుజువైంది. అందుకే కోర్సులు ఎంచుకునే ముందు, కెరియర్ గురించి ఆలోచించే ముందు కౌన్సెలింగ్ తీసుకోవాలనేది నిపుణుల సలహా. విద్యార్థులకు ఈ విషయంలో సాయం చేసేందుకు చాలా సంస్థలున్నాయి.

ప్రతిభ.ఈనాడు.నెట్

పదోతరగతి నుంచి పీహెచ్‌డీ పూర్తయ్యే వరకూ విద్యార్థులకు కావాల్సిన సమస్త సమాచారం ఇక్కడ దొరుకుతుంది. ఎటువంటి కోర్సులు ఎంచుకోవాలి, ప్రవేశ పరీక్షలు - పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనే వివరాలతోపాటు ఎప్పటికప్పుడు తాజా విద్య, ఉద్యోగ సమాచారం, ఆన్‌లైన్ టెస్టులు, ఇంగ్లిష్ లెర్నింగ్, ఈ-బుక్స్, మోడల్ పేపర్లు.. ఇలా ఎన్నో ఉపయోగకరమైన అంశాలు ఇక్కడ ఉంటాయి. విద్యార్థులకు తమ చదువు, కెరియర్‌ల గురించి ఎటువంటి సందేహాలు ఉన్నా 'ఆస్క్ ది ఎక్స్‌పర్ట్' కాలమ్ ద్వారా నిపుణులను సంప్రదించవచ్చు. ఈ సేవలన్నీ పూర్తిగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చు.

ఎన్‌సీఎస్.జీవోవీ.ఇన్

నేషనల్ కెరియర్ సర్వీస్ (ఎన్‌సీఎస్) కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే వేదిక. మినిస్ట్రీ ఆఫ్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ సంబంధిత సంపూర్ణ సమాచారం ఉచితంగా అందించేలా దీన్ని ప్రవేశపెట్టారు. ఇందులో కెరియర్ కౌన్సెలింగ్‌తోపాటుగా ఉద్యోగావకాశాలు, నైపుణ్యాభివృద్ధి, వివిధ కోర్సులకు సంబంధించిన సమాచారం, ఇంకా చాలా లభిస్తాయి. ఈ ప్లాట్‌ఫామ్‌లో కెరియర్ కౌన్సెలర్లు, ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్లు, పరిశ్రమలు రిజిస్టర్ చేసుకున్నాయి. వీరంతా ఒకచోట విద్యార్థులకు సరైన సమాచారం అందించేలా బృందంగా పనిచేసేందుకు ఈ ప్లాట్‌ఫామ్ కృషి చేస్తుంది. 14 ఏళ్ల వయసు దాటిన వారు ఎవరైనా వివరాలు నమోదు చేసుకుని కావాల్సిన అంశాలు తెలుసుకోవచ్చు. జాబితాగా కనిపించే కెరియర్ కౌన్సెలర్లలో కావాల్సిన వారిని ఎంచుకుని సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు.

ఐడ్రీమ్ కెరియర్.కామ్

ఇందులోకి లాగిన్ అవ్వడం ద్వారా ఉచితంగా వెయ్యికి పైగా కెరియర్‌లను గురించి రాసిన డ్యాష్‌బోర్డ్‌ను యాక్సెస్ చేయవచ్చు. కాలేజీలు, ప్రవేశపరీక్షలు, స్కాలర్‌షిప్‌లు, 15కు పైగా దేశాల్లో విద్యావకాశాల గురించి మొత్తం సమాచారం ఇందులో లభిస్తుంది. ఇంకా పూర్తిస్థాయిలో పన్ టు పన్ కావాలంటే రుసుము చెల్లించి సెషన్ బుక్ చేసుకోవచ్చు. ఇందులో విద్యార్థితోపాటు, తల్లిదండ్రులకు కూడా కౌన్సెలింగ్ ఇస్తారు. 9వ తరగతి చదివే వారి నుంచి ఈ సేవలు మొదలవుతాయి. సైకోమెట్రిక్ అనాలిసిస్ చేయడం ద్వారా ఇది విద్యార్థులను అంచనా వేస్తుంది.

మైండ్లర్.కామ్

ఈ వేదిక 5 అంచెల అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థిని అంచనా వేస్తుంది. ఓరియంటేషన్ స్టైల్, ఇంట్రెస్ట్, పర్సనాలిటీ, ఆప్టిట్యూడ్, ఎమోషనల్ కోషంట్‌లను పరిశీలించడం ద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలను గుర్తిస్తుంది. ఆ తర్వాత నిపుణుల ద్వారా వన్ టు వన్ నిర్వహించి విద్యార్థి రిపోర్ట్‌ను మరింత విపులంగా వివరించేలా చేస్తుంది. చాలాచోట్ల లభించని వర్చువల్ ఇంటర్న్‌షిప్స్ ఇక్కడ ప్రత్యేకంగా దొరుకుతాయి. విదేశాలకు వెళ్లేటప్పుడు రాయాల్సిన దరఖాస్తుల గురించి కూడా పూర్తిస్థాయిలో నేర్చుకోవచ్చు. మొదట కొంత కాలానికి ఈ సేవలను ఉచితంగా ఉపయోగించుకోవచ్చు. అనంతరం ఇంకా కొనసాగించాలంటే రుసుము చెల్లించాలి.

ఎడ్యుమైల్‌స్టోన్.కామ్

కెరియర్ కౌన్సెలింగ్ రంగంలో ఈ సంస్థకు చక్కని అనుభవం ఉంది. దేశం మొత్తం మీద ఇప్పటివరకూ లక్షల్లో విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చింది. దాదాపు 4200 మందికిపైగా కౌన్సెలర్లు ఈ సంస్థతో అనుసంధానమై పనిచేస్తున్నారు. 150కిపైగా ప్రాంతాల్లో వీరు నేరుగా సేవలు అందిస్తున్నారు. 5వ తరగతి విద్యార్థుల నుంచి ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న వారి వరకూ, విదేశాల్లో చదవాలి అనుకునేవారికి ఎటువంటి సలహాలు, సూచనలు అయినా అందిస్తున్నారు. కనీస సమాచారం అంతా ఉచితంగా తెలుసుకోవచ్చు, ఆర్టికల్స్ చదివే వీలుంది. విద్యార్థికి ప్రత్యేకించి వివరాలు కావాలంటే కొంత రుసుము చెల్లించాలి.

ఫ్రెషర్స్‌వరల్డ్.కామ్

ఇది ఒక ఎంప్లాయిమెంట్ పోర్టల్. యూట్యూబ్‌లో కెరియర్ సంబంధిత వీడియోల ద్వారా విద్యార్థులకు చేరువయ్యింది. వివిధ ఉద్యోగాల తీరు, వాటికి కావాల్సిన అర్హతలు, ఉద్యోగావకాశాలు.. ఇలా వీటన్నింటి గురించి తెలియజేస్తుంది. ఉచిత రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వ, ప్రైవేటు, వర్క్ ఫ్రమ్ హోమ్ ఉద్యోగాలు, ఇంటర్న్‌షిప్‌లు, కెరియర్‌కు సంబంధించి వివిధ అంశాలపై వీరు నిర్వహించే వెబినార్లు, రాష్ట్రాల వారీగా ఉద్యోగ నోటిఫికేషన్లు, రెజ్యూమె బిల్డింగ్, ఇంటర్వ్యూ సన్నద్ధత... ఇలా సేవలన్నీ ఉపయోగించుకోవచ్చు. ఇంతకంటే ఇంకా సమాచారం కావాలి అనుకునేవారు ప్రీమియం మెంబర్‌షిప్ తీసుకునే అవకాశం ఉంది. అందులో అడ్వాన్స్‌డ్ సేవలు, ఉద్యోగావకాశాలు, ప్రయారిటీ షార్ట్‌లిస్టింగ్ వంటివి ఉంటాయి.

మ్యాప్‌మైటాలెంట్.ఇన్

ఇది దిల్లీ కేంద్రంగా ఉండే కెరియర్ కౌన్సెలింగ్ వేదిక. విద్యార్థిని పూర్తిగా అంచనా వేయడం ద్వారా వీరు కెరియర్ కౌన్సెలింగ్ ఇస్తారు. బిహేవియరల్ సైన్స్ సహాయం ద్వారా ఉన్న బోలెడన్ని ఆప్షన్లలో ఏది ఎంచుకోవచ్చో తెలిసేలా చేస్తారు. విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన కెరియర్ కౌన్సెలర్లు ఇందులో ఉన్నారు. ఇందులో అసెస్‌మెంట్ ప్రాసెస్‌కు, రిపోర్టుల జారీకి ఏ రుసుములూ చెల్లించాల్సిన అవసరం లేదు. విద్యార్థి పర్సనాలిటీ అసెస్‌మెంట్ పూర్తి చేసిన తర్వాత అతడికి కావాల్సిన సమాచారం తీసుకోవచ్చు.

శిక్ష.కామ్

ప్రపంచం మొత్తం మీద ఉన్న కాలేజీల గురించి దాదాపుగా సమాచారం అంతా ఇందులో లభిస్తుంది. ముఖ్యంగా యూజీ, పీజీ కోర్సులు చేయదలచిన విద్యార్థుల కోసం ఇది పనిచేస్తోంది. వీరి వద్ద దాదాపు 1400 వరకూ విద్యాసంస్థలు, 40 వేలకు పైగా కోర్సుల గురించి సమాచారాన్ని లక్షల్లో విద్యార్థులు ఉపయోగించుకున్నారు. మూడున్నర లక్షల మందికి పైగా విద్యార్థులు వీరు నమోదు చేసుకున్నారు. కొత్తగా ఉచిత కౌన్సెలింగ్ అవకాశాన్ని ప్రవేశపెట్టిందీ సంస్థ. దీని ద్వారా విద్యార్థి నేరుగా చాట్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. విద్యార్థిపరంగా సూచనలు అందుతాయి. వెయ్యి మందికి పైగా నిపుణులు దీనికి అనుబంధంగా పనిచేస్తున్నారు.

1. ఆన్‌లైన్ సైట్లలో చాలావరకూ విద్యార్థుల వ్యక్తిత్వం, ఆసక్తులు, సామర్థ్యాలను అంచనా వేయడం ద్వారా కెరియర్లను సూచిస్తాయి.
2. సైకోమెట్రిక్ టూల్స్, టెస్ట్‌లను ఉపయోగించేటప్పుడు పూర్తిగా మనకేం అనిపిస్తుందో అదే జవాబు ఇవ్వడం ద్వారా కచ్చితమైన ఫలితాలను పొందవచ్చు.
3. ఇంకా ఇటువంటి వేదికలు చాలా ఉన్నాయి. అంతర్జాలంలో అన్వేషించడం ద్వారా వీటి సేవలను ఉపయోగించుకోవచ్చు. అయితే అదే సమయంలో నకిలీ వెబ్‌సైట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

గమనిక: ఈ వివరాలు విద్యార్థుల ప్రాథమిక అవగాహనకు మాత్రమే.

మెరుగైన మార్కులు రావాలంటే?

రైల్వే కానిస్టేబుల్ పరీక్షకు హాజరవుతున్నాను. దీనిలో మెరుగైన మార్కులు రావాలంటే ఏం చేయాలి?
- టి.వంశీ

రైల్వే కానిస్టేబుల్ నియామక పరీక్ష 120 మార్కులకు, 120 ప్రశ్నలతో, 90 నిమిషాల వ్యవధి గల కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ప్రతి సరైన సమాధానానికీ ఒక మార్కు, ప్రతి తప్పు సమాధానానికీ 0.33 నెగటివ్ మార్కులుంటాయి. రాత పరీక్ష, శారీరక దార్ఢ్య పరీక్ష, మెడికల్ టెస్ట్... ఈ మూడు దశలనూ విజయవంతంగా పూర్తి చేసినవారికి కానిస్టేబుల్ ఉద్యోగం లభిస్తుంది. రాత పరీక్షలో అరిథ్‌మెటిక్, జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్ ఉంటాయి. ఆర్.ఎస్. అగర్వాల్ పుస్తకాలు చాలా ఉపయోగపడతాయి. మాక్ టెస్ట్‌ల విషయానికొస్తే ఆన్‌లైన్‌లో చాలా వెబ్‌సైట్‌లు అందుబాటులో ఉన్నాయి. విశ్వసనీయతను బట్టి సరైనవాటిని ఎంచుకోండి. వాటితో పాటు రైల్వే రిక్రూట్‌మెంట్ పరీక్షల పాత ప్రశ్నపత్రాలను, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్‌కి సంబంధించిన నమూనా ప్రశ్నపత్రాలను సాధన చేయండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఏఏఐలో 342 ఉద్యోగాలు

మొత్తం 342 పోస్టుల్లో.. జూనియర్ అసిస్టెంట్ (ఆఫీస్) పోస్టులు-09, సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్)-09, జూనియర్ ఎగ్జిక్యూటివ్ (కామన్ కేడర్)-237, ఫైనాన్స్-66, ఫైర్ సర్వీసెస్-03, లా-18 ఉన్నాయి. వీటిల్లో అన్‌రిజర్వుడ్‌కు 154, ఈడబ్ల్యూఎస్‌కు 30, ఓబీసీ (ఎన్‌సీఎల్)కు 88, ఎస్సీకి 48, ఎస్టీకి 22 కేటాయించారు.

1) జూనియర్ అసిస్టెంట్ (ఆఫీస్): డిగ్రీ పాసవ్వాలి.
2) సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్): బీకామ్ పాసై రెండేళ్ల అనుభవం ఉండాలి. ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్, టాక్సేషన్ (డైరెక్ట్-ఇన్‌డైరెక్ట్), ఆడిట్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ సంబంధిత అనుభవం ఉండాలి.
3) జూనియర్ ఎగ్జిక్యూటివ్ (కామన్ క్యాడర్): ఏదైనా డిగ్రీ పాసవ్వాలి.
4) జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్): బీకామ్‌తోపాటు రెండేళ్ల ఐసీడబ్ల్యూఏ/సీఏ/ఎంబీఏ పాసవ్వాలి.
5) జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైర్ సర్వీసెస్): ఇంజినీరింగ్ డిగ్రీ/ బీటెక్ ఇన్ ఫైర్ ఇంజినీరింగ్/మెకానికల్ ఇంజినీరింగ్ /ఆటోమొబైల్ ఇంజినీరింగ్ పాసవ్వాలి.
6) జూనియర్ ఎగ్జిక్యూటివ్ (లా): మూడేళ్ల లా డిగ్రీ లేదా ఇంటర్ తర్వాత ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ రెగ్యులర్ కోర్సు పూర్తిచేయాలి. బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా పేరు నమోదు చేసుకోవాలి.

04.09.2023 నాటికి సీనియర్/ జూనియర్ అసిస్టెంట్‌కు 30 ఏళ్లు, జూనియర్ ఎగ్జిక్యూటివ్‌కు 27 ఏళ్లు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, పీడబ్ల్యూడీ అభ్యర్థులు, ఏఏఐ ఉద్యోగులకు పదేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌లకు అప్పటి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మినహాయింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు రూ.1000 ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ అభ్యర్థులు/ఏఏఐలో ఏడాది అప్రెంటిస్‌షిప్ ట్రైనింగ్ పూర్తిచేసినవారు/ మహిళా అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు.



దరఖాస్తుల ప్రారంభం: 05.08.2023
దరఖాస్తుకు చివరి తేదీ: 04.09.2023
వెబ్‌సైట్: www.aai.aero

ఎంపిక

పోస్టును బట్టి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్, కంప్యూటర్ లిటరసీ టెస్ట్, ఫిజికల్ మెజర్‌మెంట్, ఎండ్యూరెన్స్ టెస్ట్, డ్రైవింగ్ టెస్ట్ ఆధారంగా ఉంటుంది. దరఖాస్తులో తెలిపిన వివరాల ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేసి ఆన్‌లైన్ టెస్ట్‌కు అడ్మిట్ కార్డ్‌లను జారీచేస్తారు.

◆ అన్ని పోస్టులకూ ఆబ్జెక్టివ్ విధానంలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) నిర్వహిస్తారు. ఇది హిందీ, ఇంగ్లిష్ భాషల్లో ఉంటుంది.

◆ సీబీటీ ప్రశ్నపత్రంలో 120 ప్రశ్నలకు 120 మార్కులు ఉంటాయి. ఇంగ్లిష్ లాంగ్వేజ్ 20 ప్రశ్నలు (20 మార్కులు), జనరల్ ఇంటెలిజెన్స్/ రీజనింగ్ 15 ప్రశ్నలు (15 మార్కులు), జనరల్ ఆప్టిట్యూడ్/ న్యూమరికల్ ఆప్టిట్యూడ్ 15 ప్రశ్నలు (15 మార్కులు), జనరల్ నాలెడ్జ్/ అవేర్‌నెస్ 10 ప్రశ్నలు (10 మార్కులు), మేథమెటిక్స్, ఫిజిక్స్ 60 ప్రశ్నలు (60 మార్కులు). వ్యవధి 2 గంటలు.

◆ ఆన్‌లైన్ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థుల షార్ట్‌లిస్టును తయారుచేస్తారు. పోస్టును అనుసరించి అప్లికేషన్ వెరిఫికేషన్/ కంప్యూటర్ లిటరసీ టెస్ట్/ ఫిజికల్ మెజర్‌మెంట్ అండ్ ఎండ్యూరెన్స్ టెస్ట్/ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. షార్ట్‌లిస్టులోని అభ్యర్థుల రోల్‌నంబర్లను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తారు. అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి కాల్‌లెటర్లను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

◆ జూనియర్ అసిస్టెంట్ (ఆఫీస్), సీనియర్ అసిస్టెంట్ (అకౌంట్స్) పోస్టులకు ఆన్‌లైన్ టెస్ట్‌లో పాసైన తర్వాత అప్లికేషన్ వెరిఫికేషన్, కంప్యూటర్ లిటరసీ టెస్ట్ నిర్వహిస్తారు. దీంట్లో అర్హత సాధించిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

◆ జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఫైర్ సర్వీసెస్) పోస్టుకు ఆన్‌లైన్ ఎగ్జామ్ తర్వాత అప్లికేషన్ వెరిఫికేషన్, ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్, ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్ నిర్వహిస్తారు. దీంట్లో భాగంగా.. రన్నింగ్, పోల్, లేడర్, రోప్ క్లైంబింగ్, డ్రైవింగ్ టెస్ట్‌లు ఉంటాయి. వీటిల్లో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపికచేస్తారు.

జూనియర్ ఎగ్జిక్యూటివ్ (గ్రూప్-బి) పే స్కేల్ రూ.40,000-1,40,000, సీనియర్ అసిస్టెంట్ (గ్రూప్-సి) 36,000-1,10,000, జూనియర్ అసిస్టెంట్ (గ్రూప్-సి) రూ.31,000-92,000 ఉంటుంది. బేసిక్ పేతోపాటు డియర్‌నెస్ అలవెన్స్, పెర్క్స్, హెచ్‌ఆర్ఏ, ఇతర ప్రోత్సాహకాలూ ఉంటాయి. వీటితోపాటుగా సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్, మెడికల్ బెనిఫిట్స్ ఉంటాయి.

సన్నద్ధత ఎలా?

✪ సిలబస్, పరీక్ష విధానం ఏఏఐ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. వీటి గురించి ముందుగా అవగాహన పెంచుకుంటే సన్నద్ధత సులువుతుంది. పరీక్షలో ఏయే అంశాల నుంచి ఎన్ని ప్రశ్నలు వస్తాయో, ఎలా ఉండబోతోందోననే ఆందోళనా ఉండదు.

✪ తప్పు సమాధానాలకు నెగెటివ్ మార్కులు లేవు. కాబట్టి తెలియని వాటిని వదిలేయనవసరం లేదు. చివర్లో కాస్త సమయం తీసుకుని ప్రయత్నించి సమాధానాలను గుర్తించవచ్చు.

✪ పాత ప్రశ్నపత్రాలను ఎక్కువగా సాధన చేయడం వల్ల వ్యవధి లోపలే సమాధానాలు రాయడానికి క్రమంగా అలవాటుపడతారు.

✪ ఏయే అంశాల్లో మెరుగ్గా ఉన్నారో.. వేటిల్లో వెనకబడి ఉన్నారో స్పష్టంగా తెలుస్తుంది. దాంతో బలాలు, బలహీనతలను సమీక్షించుకుని అందుకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు.

✪ సబ్జెక్టులవారీగా సమయాన్ని విభజించుకోవాలి. ఎక్కువ మార్కులు వచ్చే అవకాశం ఉన్న సబ్జెక్టుకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తే ఫలితం ఉంటుంది.

✪ పరీక్ష తేదీని ఇంకా ప్రకటించలేదు. వేచిచూడకుండా ఇప్పటినుంచే సన్నద్ధతను మొదలుపెట్టటం మేలు.

✪ సొంతంగా నోట్స్ రాయడం అలవాటు చేసుకోవాలి. ముఖ్యాంశాలను సబ్జెక్టులవారీగా రాసుకోవడం వల్ల పరీక్ష ముందు వాటిని ఒకసారి రివిజన్ చేసుకుంటే సరిపోతుంది.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్

సంస్థ: డిచ్‌రోయిక్ ల్యాబ్స్ ఎల్ఎల్పీ
స్టైపెండ్: నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: నోడ్.జేఎస్, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
internshala.com/i/c120e6

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్

సంస్థ: టుగెదర్
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 4
అర్హతలు: ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/c5ba9b

హైదరాబాద్‌లో

సేల్స్ అండ్ ఆపరేషన్స్

సంస్థ: సఫైర్
స్టైపెండ్: నెలకు రూ.16,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సేల్స్ నైపుణ్యాలు
internshala.com/i/7219fb

మార్కెటింగ్

సంస్థ: రిజల్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: డిజిటల్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/9e9997

వీడియో మేకింగ్/ఎడిటింగ్

సంస్థ: యునైటెడ్ స్టూడియోస్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఆగస్టు 3
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, డిజిటల్